09.02.2023
అమరావతి

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా

పిల్లల చదువు ఇంటికి వెలుగు – ఇల్లాలి చదువు వంశానికే వెలుగు

అక్టోబర్ – డిసెంబర్ 2022 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 4,536 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ. 38.18 కోట్ల ఆర్ధిక సాయాన్ని నేడు (10.02.2023) క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్న సీఎం శ్రీ వైఎస్ జగన్

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా ఆర్ధిక సాయం అందిస్తున్న శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం.

వధూవరులు ఇద్దరికీ 10 వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి

పిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్య వివాహాలను నివారించడం, పాఠశాలల్లో చేరికల శాతాన్ని పెంచడం, డ్రాపౌట్ రేట్‌ను తగ్గించడం లక్ష్యాలుగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా. లబ్ధిదారైన వధువు, ఆమెను వివాహం చేసుకునే వరుడు తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. వివాహ తేదీ నాటికి వధువు వయస్సు 18, వరుడి వయస్సు 21 ఏళ్ళు ఖచ్చితంగా నిండాలని నిర్దేశించిన శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం

గత ప్రభుత్వంలో అరకొరగా కొన్ని వర్గాలకే ఆర్ధిక సాయం, అదీ సకాలంలో అందరికీ అందని వైనం, సాయం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరగాల్సిన దైన్యం, అర్హులైన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ నెలల తరబడి జాప్యం చేసి 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని ఎత్తివేసిన దుస్థితి. 2018 – 19 సంవత్సరంలో ఏకంగా 17,709 మంది లబ్ధిదారులకు రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.

మరి శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వంలో లంచాలకు, వివక్షకు తావు లేకుండా, కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగే దుస్థితి లేకుండా గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ల క్రింద అర్హులందరికీ సంతృప్తస్థాయిలో లబ్ధి

పేదల ఇంట్లో పెళ్ళి కూడా ఆనందాల అనుభూతులను మిగిల్చేలా, గత ప్రభుత్వంలో అందిస్తామని ఎగ్గొట్టిన సాయానికి దాదాపు రెట్టింపు ఆర్ధిక సాయం

తేడా గమనించండి

ఎస్సీలకు గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్ధిక సాయం రూ. 40,000

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 1,00,000

ఎస్సీలకు (కులాంతర వివాహం) గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 75,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 1,20,000

ఎస్టీలకు గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 50,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 1,00,000

ఎస్టీలకు (కులాంతర వివాహం) గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 75,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 1,20,000

బీసీలకు గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 35,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 50,000

బీసీ (కులాంతర వివాహం) గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 50,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 75,000

మైనార్టీలు గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 50,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 1,00,000

విభిన్న ప్రతిభావంతులు గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 1,00,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 1,50,000

భవన, ఇతర నిర్మాణ కార్మికులు గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం రూ. 20,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద ఈ ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 40,000

ప్రతి త్రైమాసికానికి ఒకసారి లబ్దిదారుల ఎంపిక

వధూవరులు వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి, సంబంధిత అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి వివరాలను ధృవీకరించుకుని, ప్రతి ఏటా ఫిబ్రవరి, మే, ఆగష్టు, నవంబర్‌లలో ఆయా త్రైమాసికాలకు సంబంధించిన అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సాయం అం